RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబాద్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం
ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్
బుధవారం 15 - ఏప్రిల్ - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 27 | పేజీలు : 8 | వెల - 5

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY
CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD
Wednesday 15 - 04 - 2026 | VALLUM - 5 | ISSUE 0 27 | PAGES - 8 | RS 5 /

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా



కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నసమ్రాట్ 2లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ 2లో



## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు



దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు**
**10 మంది కార్మికులు మృత్యువాత**

2లో

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు.

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు
యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి



# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

**బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి**
**తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట**
**దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు**
**ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం**
**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి**

దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.

గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

## సమ్మె యోచన విరమించండి



**మా తలుపులు తెరిచే ఉన్నాయి**
**ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి**

ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి



**ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి**
**జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు**



## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం**
**రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం**
**అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు**
**విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు

## ప్రజలను బంద్రోతుగా చూస్తున్నారా?



**లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా**
**ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు**
**ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా**
**రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ



**కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి**
**కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు**
**కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## సమ్మె యోచన విరమించండి

సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్థరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు: తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం

మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్‌టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక రూపంలో విడుదల చేస్తామని వెల్లడించారు. అయితే, అంతకంటే ముందే ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో కొన్ని "ప్రాధాన్యత హామీలను" ఆయన ప్రజల ముందుంచారు. ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత రంగానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన విజయ్, ఈ రంగానికి పలు కీలక హామీలు ప్రకటించారు. చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో నేరుగా విక్రయించుకునేందుకు ప్రత్యేకంగా ఒక ఈ-కామర్స్ బ్రాండ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత మగ్గాలు లేదా పవర్‌లూమ్‌లు ఉన్న ప్రతి కుటుంబానికి, పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, విద్యుత్ సవాళ్లను అధిగమించేందుకు ఏటా రూ. 30,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యూనిట్లకు 500 యూనిట్ల వరకు, పవర్‌లూమ్‌లకు 1,500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నూలు, రంగులపై 50 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను దమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# నిర్మాణ దశలోనే షోకాజ్ నోటీసులు

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో అనుమతుల్లేకుండా నిర్మించిన ఆరంతస్తుల భవన నిర్మాణానికి సంబంధించి ఆ యజమాని అజీమ్‌కు పది నెలల క్రితం నుంచే పలు దఫాలుగా నోటీసులు ఇచ్చినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటుకు ముందు (జూలై 19, 2024) నాలుగు అపార్ట్‌మెంట్లను అజీమ్ నిర్మించి, ఫ్లాట్లు విక్రయించాడని, వాటి జోలికి హైడ్రా వెళ్లలేదని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటయ్యాక ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ చేపట్టిన భవనానికి నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టినట్టు పేర్కొన్నారు. నోటీసులు జారీ, అనుమతులు, భూ యాజమాన్యపు హక్కుల నిర్ధారణపై సమగ్ర విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. నోటీసులివ్వకుండా చర్యలు తీసుకున్నారంటూ భవన యజమానుల ఆరోపణలు, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై ప్రకటనలో ఆయన స్పష్టతనిచ్చారు. ఐలాపూర్‌లో నిర్మించిన ఆరంతస్తుల అపార్ట్‌మెంట్‌కు సంబంధించి అనుమతులు ఉంటే చూపించాలని గత ఏడాది జూన్ 25న షోకాజ్ నోటిసు ఇచ్చినట్లు హైడ్రా పేర్కొంది. గ్రామ పంచాయతీ అనుమతులిచ్చిందని, ఐలాపూర్‌లో కాదు.. కిష్టారెడ్డిపేటలో భవనం నిర్మిస్తున్నామని అజీమ్ సమాధానమిచ్చాడని, అనుమతి పత్రాలను మాత్రం సమర్పించలేదని హైడ్రా స్పష్టం చేసింది. అజీమ్ సమాధానంపై సమగ్ర విచారణ జరిపి.... పంచాయతీ, మునిసిపాలిటీ నుంచి ఎక్కడా అనుమతులు తీసుకోలేదని నిర్ధారణకు వచ్చామని.. అక్రమ నిర్మాణాన్ని వారే తొలగించాలని సూచిస్తూ అదే ఏడాది జూలై 3న స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చినట్లు, 15 రోజుల వ్యవధిలో స్పందించకపోతే కూల్చివేస్తామని, అందుకయ్యే ఖర్చు భవన యజమానే భరించాల్సి ఉంటుందని ఆ ఆర్డర్‌లో స్పష్టం చేసినట్లు వెల్లడించింది. అయితే షోకాజ్ నోటిస్, స్పీకింగ్ ఆర్డర్‌ను పట్టించుకోకుండా ఆరంతస్తులతో భవన నిర్మాణం పూర్తి చేసినట్లు హైడ్రా వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. హైడ్రా నోటిసుల జారీ విషయం తెలియడంతో అపార్ట్‌మెంట్‌లలో ఉన్న 45 ఫ్లాట్లను కొనేందుకు ఎవరూ ముందుకు రాలేదని, దీంతో అనుచరులు, తెలిసిన వ్యక్తుల కుటుంబాలను తీసుకొచ్చి 20 ఫ్లాట్లలో అజీమ్ ఉంచాడని, నివాసాల జోలికి హైడ్రా వెళ్లదనే ఉద్దేశంతో ఈ వ్యూహం రచించినట్లు హైడ్రా పేర్కొంది. అయితే వారంతా అద్దెకున్న వారేనని నిర్ధారించుకొని.. ఆ కుటుంబాలను ఖాళీ చేయించాలని భవన యజమానికి మరోసారి నోటిసులిచ్చినట్లు వెల్లడించింది. అయినా వారిని ఖాళీ చేయించకుండా.. మరికొన్ని కుటుంబాలను ఆ ఫ్లాట్లలోకి తీసుకువచ్చే పనిలో అజీమ్ నిమగ్నమయ్యాడని తెలిపింది. ఈ క్రమంలోనే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న వారిని ఖాళీ చేయించి, ఈ నెల 11వ తేదీన రెవెన్యూ, మునిసిపల్, పోలీసు శాఖలతో కలిసి కూల్చివేతలు చేపట్టినట్లు వెల్లడించింది.

**హైకోర్టు స్టే ఆర్డర్ ఖాతరు చేయకుండా...**

ఐలాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు 1263 ఎకరాల భూమి స్వరూపం మార్చొద్దని 1998, 2013లో హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని హైడ్రా పేర్కొంది. న్యాయస్థానం ఆదేశాలు పట్టించుకోకుండా ముఖీం గెస్ట్‌హౌసతోపాటు 40 ఎకరాల్లో ఫామ్‌హౌస్ నిర్మించాడని పేర్కొంది. గెస్ట్‌హౌస్ తొలగించి.. 40 ఎకరాల ఫామ్‌హౌసకు హైడ్రా ఫెన్సింగ్ వేసినట్టు , ఆ తర్వాత ఆరంతస్తుల భవనం కూల్చివేశామని పేర్కొంది. సర్వే నంబర్ 119లోని గిరిజన తండాలో ఇళ్లను కూల్చలేదని, ఈ విషయాన్ని న్యాయస్థానంకు వివరించినట్లు స్పష్టం చేసింది.



## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు. మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి:

"మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## నర్సింహులపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగాఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించిన ఎస్సై సురేష్



**నర్సింహులపేట, ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** నర్సింహులపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఎస్సై సురేష్ పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాన హక్కులు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రముఖులు, యువకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కురవిలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



**ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–**భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మి రాజు నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొని అంబేద్కర్‌కు తమ గౌరవాన్ని తెలియజేశారు.

## అధిక ధరలకు మద్యం విక్రయం వైన్స్ దుకాణాలపై సర్పంచ్‌లు నిరసన




**దంతాలపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :–** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్న కౌశిక్, భవాని వైన్స్ దుకాణాల్లో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ దంతాలపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువకు మద్యం అమ్ముతున్నారని నిరసనకారులు ఆరోపించారు. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు.

## మంటల ముప్పు.. క్షణాల్లో అదుపు! రైతులను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



**డోర్నకల్ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామ పరిధిలోని వరి పొలాల్లో మంగళవారం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి స్థానికంగా కలకలం రేపింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపిస్తూ పొలాలను ఆవరించడంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పరిస్థితి క్షణాల్లో విషమించవచ్చనే ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సాహసోపేతంగా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి సమయోచిత చర్యలు, చాకచక్యంతో పెద్ద ప్రమాదం తప్పింది. భారీ నష్టం వాటిల్లకుండా పంటలను రక్షించగలిగారు. ఈ ఘటన రైతులకు గట్టి హెచ్చరికగా నిలిచింది. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో మరోసారి స్పష్టమైంది. పంటలు ప్రమాదంలో పడిన నేపథ్యంలో బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించి పొలాలను కాపాడిన అగ్నిమాపక సిబ్బందికి గ్రామ రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంటలను అదుపులోకి తెచ్చే క్రమంలో సహకరించిన జి. ఆకు, జి. చందు, జి. పవన్ కళ్యాణ్, జి. రాందాస్, జి. బులాయి, బి. సోనియా, జి. టాకుతదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.



## ముదిరెడ్డిపల్లి వద్ద అండర్ పాస్ పెట్టకపోతే రోడ్డు పనులు చేయనివ్వం

### రోడ్డు పనులు నిలిపివేసిన గ్రామస్తులు



**జడ్చర్ల ఏప్రిల్ 14 సూర్య న్యూస్** రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద జరుగుతున్న బ్రిడ్జి పనుల్లో ముదిరెడ్డిపల్లి చౌరస్తాలో అండర్పాస్ ఏర్పాటు చేయకుండా పోలేపల్లి సజ్జి వద్ద అండర్పాస్ ఏర్పాటు చేస్తున్నారని తమ గ్రామ చౌరస్తాలనే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు బ్రిడ్జి నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద అండర్పాస్ వదులుతామని హామీ ఇస్తే తప్ప పనులు కొనసాగనివ్వమని ముదిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మీనా శేఖర్ గౌడ్, రాయపల్లి గ్రామ సర్పంచ్ గాయత్రి మల్లేష్ గౌడ్ ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతానికి చేరుకుని అక్కడ పనులను ఆపివేశారు . తమకు ఖచ్చితమైన హామీని ఇచ్చిన అనంతరమే పనులు కొనసాగించాలని వారు సంబంధిత రోడ్డు సిబ్బందికి సూచించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా. సమానత్వ సమాజం కోసం కృషి చేయాలని పిలుపు



**డోర్నకల్ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్ర అపారమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వ స్థాపన కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్య, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ సబరీష్, ఎమ్మెల్సీ తక్కనపల్లి రవీందర్ రావు, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా నాయక్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

### -మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



**రామగిరి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని కోల్ కారిడార్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు సైతం హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏసీ సెల్ మండల అధ్యక్షుడు ఖండే పోషం, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొట్ట బాపన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, సర్పంచులు చిందం మహేష్, ఇల్లందుల సంజీవ్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, బుద్ధార్తి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట రాజ్ కుమార్, రామగిరి మండలం మాజీ యూత్ అధ్యక్షులు దాసరి శివ, మండల మహిళా ఉప అధ్యక్షురాలు జాగారి రజిత, నాగేపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సది, కల్వచర్ల గ్రామ శాఖ రేండ్ల కృష్ణమూర్తి, మాజీ ఉప సర్పంచ్లు వేము కనుకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, పీవీ గౌడ్, బత్తుల రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఎమ్మార్సీ రెడ్డి, రమేష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండ్రోజుల్లో అమెరికా-ఇరాన్ రెండో విడత చర్చలు: ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి చర్చలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రెండ్రోజుల్లోనే ఈ పరిణామం చోటుచేసుకోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చలు పాకిస్థాన్‌లో జరిగేందుకే తాము మొగ్గు చూపుతున్నట్లు ఆయన తెలిపారు. న్యూయార్క్ పోస్ట్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయం వెల్లడించారు.

## అనుకున్న సమయానికే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.



**డోర్నకల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :–** కురవి మండలం కందికొండ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాన్ని అత్యవసరంగా ప్రతిష్టించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నుండి నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రత్యేక ఏర్పాట్లతో హుటాహుటిన కందికొండకు తరలించారు. స్థానిక ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ, విగ్రహాన్ని అనుకున్న సమయానికే ఆవిష్కరించేందుకు అధికారులు వేగంగా చర్యలు చేపట్టడం విశేషం. ఈ ఏర్పాట్లను మరిపెడ సీఐ పవన్ కుమార్, సీరోలు ఎస్ఐ సంతోష్ స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి దశను సమీక్షిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి, భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహ ధ్వంస ఘటనపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మరోవైపు, అంబేద్కర్ విగ్రహాన్ని తక్షణమే పునఃప్రతిష్టించడం ద్వారా సామాజిక ఐక్యతను కాపాడే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ, అధికారుల వేగవంతమైన చర్యలతో పరిస్థితి అదుపులోకి వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాటం అవసరం.



**డోర్నకల్ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** అణగారిన వర్గాల రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలంటే ముందుగా సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ సామాజిక వ్యవస్థలోని అసమానతలను విశ్లేషించి అన్ని వర్గాల సంక్షేమం కోసం రాజ్యాంగంలో హక్కులను పొందుపరిచిన గొప్ప తాత్వికవేత్త అంబేద్కర్ అని కొనియాడారు. వివక్షత, అంటరానితనం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో దళిత వర్గాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, అణగారిన వర్గాలు సంఘటితంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే భూముల సమస్యలు, ప్రభుత్వాల అన్యాయ చర్యలపై ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి తురక రమేష్, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కన్నే వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బొల్లం అనిల్, జిన్నా, ఉదయ్, కాట్యాల కృష్ణ, వేణు, అరుణ్, సుమన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్షణకు సమ్మర్ క్యాంపులు కలెక్టర్ హామీ

### అథ్లెటిక్ అసోసియేషన్ వినతికి తక్షణ స్పందన



**డోర్నకల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం జిల్లా యువత భద్రతపై కీలక అంశాన్ని ప్రస్తావించారు. వేసవి కాలంలో యువత చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యువతకు సురక్షిత వాతావరణంలో ఈత శిక్షణ అందించేందుకు సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్, యువత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తప్పకుండా సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం పట్ల అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువత ప్రాణాలను కాపాడే దిశగా తీసుకున్న ఈ చర్యకు స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## మహారాష్ట్రలో ఆటో, ట్యాక్సీడ్రైవర్లకు మరాఠీ రావాల్సిందే.. లేకపోతే లైసెన్స్ కట్!

మహారాష్ట్రలో లైసెన్స్ కలిగిన ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఇకపై మరాఠీ భాష తప్పనిసరిగా తెలిసి ఉండాలి. ఈ నిబంధన మే 1 (మహారాష్ట్ర దినోత్సవం) నుంచి అమల్లోకి రానుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ మంగళవారం ప్రకటించారు. మరాఠీ చదవడం, రాయడం రాని డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధన అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 59 ప్రాంతీయ, ఉప-ప్రాంతీయ రవాణా కార్యాలయాల ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నారు. ఈ తనిఖీల సమయంలో డ్రైవర్లకు మరాఠీ చదవడం, రాయడం వచ్చో లేదో పరిశీలిస్తారు. నిబంధనలు పాటించని వారి లైసెన్సులు తక్షణమే రద్దు చేస్తారు.

సూర్య
బుధవారం 15 - 04 -2026

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సిడి ఆవిష్కరణ



**రామగిరి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం రామగిరి మండలం లద్నాపూర్ కు చెందిన కళాకారుడు తాళ్లపెల్లి నారాయణ గౌడ్ రూపొందించిన సిడిని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ప్రతి ఏడాది దివంగత శ్రీపాదరావు వర్ధంతి వేడుకలకు ఆయన స్మారకర్థం నారాయణ సిడి రూపొందించడం విశేషం. దుద్దిల్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పాటను తాళ్లపల్లి నారాయణ గౌడ్ సమర్పించగా పులిపాక బాణయ్య పాటను రచించారు. తెలంగాణ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నిరుద్యోగ కళాకారులు తాళ్లపల్లి నారాయణ గౌడ్, పులిపాక బానయ్య, గాజుల రమేష్, చిలుక సమ్మయ్య, వడ్లకొండ రవి వర్మ, గోస్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### అధ్యక్షుడు బొక్క కుమార్



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** కిట్స్ వాకర్ అసోసియేషన్ ఎర్రగట్టుగుట్ట హసన్పర్తి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవములు అసోసియేషన్ అధ్యక్షులు బొక్క కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొక్క కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ నాటి సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన మహా నాయకుడని, పేద కుటుంబంలో జన్మించి చదువుపై ఉన్నటువంటి మక్కువతో అనేక వివక్షత కష్టాలకు ఓర్చుకుని ఉన్నత చదువులు చదివి భారత ప్రజాస్వామ్యానికి గుండె లాంటి రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశ రాజ్యాంగాన్ని రచన చేశారు. స్వతంత్ర భారత ప్రభుత్వ మొదటి న్యాయశాఖ మంత్రిగా సమాజంలో ఉన్న కుల వివక్షతలకు, అసమానతులను రూపుమాపడానికి నిరంతరం కృషి చేసినటువంటి దార్శనికుడు అంబేద్కర్ అని, మనం కూడా ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుల తో పాటు విధులు కూడా నిర్వర్తించాలని దేశ పౌరులుగా ప్రాథమిక హక్కులను అనుభవిస్తూ విధులను కూడా నెరవేరుస్తూ దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 303 జిల్లా డిప్యూటీ గవర్నర్ నాగమల్ల సుధీర్, గౌరవ అధ్యక్షులు శ్రీధర్, అసోసియేషన్ కార్యదర్శి చకిలం చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షులు పుల్లదుర్గారం, సలహాదారులు బోడ యుగంధర్, మురాల శంకర్రావు, ఆకుల సదానందం, ప్రభాకర్ రెడ్డి, కనిపర్తి రమేష్ ,వివేక్ వర్ధన్ రెడ్డి, చెన్నూరు సత్యనారాయణ, మసన కుమార్ ,దాది మధు, గాలి సత్యనారాయణ, బోడ సారంగపాణి, వల్లాల శ్రీకాంత్, పాపయ్య శ్రీనివాస్, వాకర్స్ సభ్యులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాజారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామగిరి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** రామగిరి మండలంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రామగిరి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు మహానీయునికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన అంబేద్కర్ ఎన్నో సామాజిక అవమానాలను ఎదుర్కొని, అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, అణగారిన వర్గాల కోసం పోరాడారని స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రాసి, చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించారన్నారు. కులరహిత, సమానత్వ సమాజ స్థాపన కోసం ఆయన కృషి చేశారు. విద్యను ఆయుధంగా మార్చుకోవాలని ఆయన యువతకు సందేశమిచ్చారన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిజం చేయడం, అంటే సామాజిక న్యాయాన్ని పాటించడం, మన బాధ్యతఅని తెలియజేసారు అనంతరం జై భీమ్! అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ ఇరుగురాల సంపత్, కార్యదర్శి కొత్త కమలాకర్, మహిళా అధ్యక్షురాలు రోడ్డ వరలక్ష్మి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు మైదాపు సందీప్, ఎస్సీ మోర్చా నాయకులు రసూరి అరుణ్ కుమార్ తదితరులు పాలుగోన్నారు.

## కొండమల్లేపల్లి లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :–** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిసర్లపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పందుల వెంకటయ్య, చెన్నారం గ్రామపంచాయతీలో సర్పంచ్ తులసి రామ్ నాయక్ , కొత్త బావి గ్రామపంచాయతీలో జంగమ్మ యాదయ్య యాదవ్, గుర్రపుతండ గ్రామపంచాయతీలో సేవా నాయక్ , కేశతండ గ్రామపంచాయతీలో రమావత్ రాజు నాయక్, కొండమల్లేపల్లి గ్రామపంచాయతీతో పసునూరి యుగేందర్ రెడ్డి తోపాటు పలు గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించినారు. అంబేద్కర్ చౌరస్తాను సుందరంగా తీర్చిదిద్ది ఆకర్షణీయంగా అంబేద్కర్ చౌరస్తాకు పూల అలంకరణ జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**హనుమకొండ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ పరిరక్షణకు చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం, ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో మేయర్, కలెక్టర్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి.హెచ్.ఓ రమేష్, పి.ఆర్.ఓ ఆయుబ్ అలీ, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్, గౌరవ అధ్యక్షులు బాకం సంతోష్, ఎల్పుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### పెంబర్తిలో "న్యాయ్ భోజ్-సహా పంక్తి భోజనం"

### కార్యక్రమాన్ని నిర్వహించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో "న్యాయ్ భోజ్–సహా పంక్తి భోజనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాలులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ పీఠికను అందరూ కలిసి సామూహికంగా పఠించి, రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కుల, మత, వర్గ విభేదాలను పక్కన పెట్టి, అందరూ ఒకే పంక్తిలో కూర్చుని భోజనం చేసి 'సమానత్వ' సందేశాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన ఈ దేశ సంపద అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుంది. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన 'న్యాయ్' యాత్ర స్ఫూర్తితోనే నేడు ఈ 'న్యాయ్ భోజ్' నిర్వహించామని అన్నారు" ఈ కార్యక్రమంలో వివిధ అనుబంద సంఘాల చైర్మన్లు, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




### సిపిఎం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన

**డోర్నకల్ ఏప్రిల్ 14సూర్య న్యూస్:–** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గార్ల పట్టణంలో సిపిఎం మరియు అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటంతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, మల్లెల నాగమణి, చింత ఎల్లయ్య, చింత మౌనిక, జి వీరభద్రం, ప్రవీణ్, సాయి, మల్లయ్య, ఇస్తారి, సర్వర్, కోటయ్య, సర్వయ్య, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

### -జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు

**రామగిరి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:–** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్జీ 3, ఏపిఏ ఏరియాల ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం. అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. బిఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈవేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ఎస్వోటు జిఎం బివి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్టి లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్, ఎస్సి, ఎస్టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్, భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, అధికారులు ఐలయ్య, చంద్ర శేఖర్, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# వరంగల్ వీధుల్లో నీలి ప్రవాహం అడుగడుగునా అంబేద్కర్ స్మరణతో హోరెత్తిన ట్రైసిటీ

**ఆకాశమంత నీలి రంగు సముద్రమంత జన ప్రవాహం**
**గుండె లోతుల్లోంచి ఉవ్వెత్తున ఎగసిపడిన జై భీమ్ నినాదాలు**
**వరంగల్ ట్రై సిటీ వీధులు ఒక అద్భుత దృశ్యానికి వేదికయ్యాయి**
**హసన్‌పర్తి టూ హన్మకొండ బైక్ లతో గర్జించిన అంబేద్కర్ అభిమానులు**

**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:-** హసన్‌పర్తి నుండి మొదలైన వేలాది బైక్‌ల ర్యాలీ నగరాన్ని చుట్టేసింది. గాలిలో రెపరెపలాడుతున్న నీలి జెండాలు, బైక్ హారన్ల మధ్య యువత ఉత్సాహం చూస్తుంటేకే.యు. క్రాస్ వరకు సాగుతున్న ఈ ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ ఒకే నినాదంతో కదం తొక్కుతున్నారు.కనివినీ ఎరుగని సమానత్వపు నడక కేంద్ర ప్రభుత్వం దళితలపై బహుజనులపై చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేవిధంగా ఎమ్మెల్యే నాగరాజు వినూత్నంగా ఆలోచించి వాక్ ఫర్ ఈక్వాలిటి అనే మహోత్తరా కార్యక్రమనికి పునాది వేశారు.ప్రస్తుతం ఉప్పెనలా సాగుతున్న ఈ ర్యాలీని చూసేందుకు రెండు కళ్లు సరిపోవడం లేదు ఎటు చూసినా నీలి రంగు తో బ్లూ ఆర్మీ అద్భుతమైన ర్యాలీని నిర్వహిస్తున్నారు.



కె.యు. క్రాస్ నుండి కలెక్టరేట్ వరకు సాగుతున్న పాదయాత్ర ఒక అద్భుతం. సుమారు 4,000 మందికి పైగా అశేష జనవాహిని రోడ్లపైకి రావడంతో వరంగల్ రాజవీధులు నీలి సముద్రాన్ని తలపిస్తున్నాయి.చిన్న పెద్ద ముసలి ముతక,ఉత్సాహంతో ఊగిపోతున్న యువతఇలా ప్రతి ఒక్కరూ ఆ దూరాన్ని సైతం లెక్కచేయకుండా అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగుతున్నారు.డప్పు దరువులు, ఆటపాటలు, అంబేద్కర్ గొప్పతనాన్ని చాటిచెప్పే గీతాలతో వాతావరణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది. ఎమ్మెల్యే నాగరాజు అడుగులో అడుగు వేస్తూ ప్రజా ప్రతినిధి అనే గర్వం లేకుండా, సామాన్య అంబేద్కర్ అభిమానిగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జనంతో కలిసి నడవడం ఈ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన పిలుపుతో కదిలివచ్చిన ఈ జనసందోహం చూస్తుంటే, వరంగల్ గడ్డపై అంబేద్కర్ సిద్ధాంతాలు బలంగా పాతుకుపోనున్నాయి.

## పట్టుదలతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన హాసిని.. యువతకు ఆదర్శం



**సిరోలు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** సిరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు ఆకోజు హాసిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో అద్భుతమైన మొదటి ర్యాంక్ సాధించి.ఇప్పుడు ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాలలో 991 మార్కులు సాధించి, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. సాధారణ కుటుంబంలో జన్మించిన హాసిని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి, ఈ విజయాన్ని సాధించడం ప్రత్యేకతగా నిలిచింది అని, నిరంతర శ్రమ, పట్టుదల, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె విజయంతో మరోసారి నిరూపితమైంది. చదువుపై ఆసక్తి, సమయపాలన, గురువుల సూచనలు పాటించడం, ఆమె విజయ రహస్యంగా నిలిచాయి. విద్యనే ఆయుధంగా తీసుకుని ముందుకు సాగిన ఆమె, తన ప్రతిభతో గ్రామం మాత్రమే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలో, కూడా గుర్తింపు పొందింది. ఆమె సాధించిన ఈ విజయంతో గ్రామంలోని విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఆమె, వంటి ప్రతిభావంతుల విజయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ఇది గొప్ప ప్రేరణగా మారుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. యువత తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేస్తే ఎలాంటి అడ్డంకులు వచ్చినా అధిగమించి విజయం సాధించవచ్చని, స్పష్టంగా తెలియజేస్తోంది. ఆమెను గ్రామ సర్పంచ్ శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాసిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని గ్రామానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఉప్పరిగూడెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సిరోలు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** సిరోలు మండలం పరిది ఉప్పరిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చూపినపట్టుదల, కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. విద్యనే శక్తిగా భావించి,"శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి అనే సందేశంతో ఆయన సమాజంలో మార్పుకు నాంది పలికారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, పిలుపునిచ్చారు. యువత విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళు లు అర్పించారు.

## ఆ నౌకలనే అడ్డుకుంటున్నాం: అమెరికా సెంట్ కామ్ ప్రకటన

అంతర్జాతీయ జలాల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసేలా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ ఓడరేవులను పూర్తిగా దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని అన్ని ఇరాన్ పోర్టుల నుంచి ఏ నౌక బయటకు వెళ్లకుండా, లోపలికి రాకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. ఈ భారీ సైనిక ఆపరేషన్ కోసం 10,000 మందికి పైగా అమెరికా నావికులు, మెరైన్లు, వైమానిక దళ సిబ్బందిని రంగంలోకి దించింది. ఈ మిషన్ కోసం డజనుకు పైగా యుద్ధనౌకలు, వందకు పైగా యుద్ధ, నిఘా విమానాలను మోహరించింది. దిగ్బంధనం ప్రారంభమైన తొలి 24 గంటల్లోనే దీని ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఇరాన్ ఓడరేవుల నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క నౌక కూడా ఈ సైనిక వలయాన్ని దాటి ముందుకు వెళ్లలేకపోయింది.

## బహదూర్ పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దుండిగల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** బహదూర్ పల్లి 294 డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదిన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుడ్డు కిషన్ రావు జెండా ఆవిష్కరణ చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల ఏళ్ల అణచివేతను తన కలంతో తుడిచివేసి, మనందరికీ రాజ్యాంగం అనే రక్షణ కవచాన్ని అందించిన విశ్వమానవుడు డా. బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే లక్ష్యంగా సామాన్యుడి ఆత్మగౌరవం కోసం, అట్టడుగు వర్గాల విముక్తి కోసం తన జీవితాన్నే ధారపోసిన ఆ మహామేధావికి ఇవే మా వినమ్ర నివాళులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీరాములు, దుడ్డు నర్సింగరావు, మాజీ సర్పంచ్ బండ నరసింహ, దుడ్డు రాహుల్, బండ వెంకటయ్య, కొమ్ము బిక్షపతి, బైండ్ల ఈశ్వర్, దుడ్డు జీతయ్య, దుడు స్వామి, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## దూలపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి



**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** దూలపల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. పలువురు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరు అనుసరించాలని, సమాజంలో విద్య, హక్కు, పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు వారి ఆశ సాధనకై అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ క్యాంపులో పాల్గొని ప్రతి ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా డయాలసిస్ బాధితుడికి చందన ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**సిరోల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** సిరోల్ మండల కేంద్ర శివారు రేకుల తండా వాసులు తేజావత్ హనుమ, కమలి బాయి ల కుమారుడు తేజావత్ వీరన్న గత ఐదు సంవత్సరాలుగా డయాలసిస్ బారిన పడి నిరుపేద వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో చందన ఫౌండేషన్ సిరోల్ ఆధ్వర్యంలో, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, సామాజికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని, పురస్కరించుకుని తేజావత్ వీరన్న కుటుంబానికి 50 కిలోల బియ్యం, రవాణా ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం సిరోల్ సర్పంచ్ హనుమంతుల రమణమ్మ, రేకుల తండా సర్పంచ్ తేజావత్ హాథిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు సభ్యులు తేజావత్ ప్రమీల శంకర్, శారద, ఈరమ్మ, సెట్ రామ్, రాములు, కవిత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్ వాహనాలకు కొత్త రూల్స్...

జాతీయ రహదారులపై పరిమితికి మించి బరువుతో (ఓవర్‌లోడ్) ప్రయాణించే వాహనాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రహదారుల భద్రతను పెంచడం, మౌలిక సదుపాయాలను కాపాడటమే లక్ష్యంగా కీలక సవరణలు చేసింది. ఈ మేరకు 'జాతీయ రహదారుల రుసుము (రేట్ల నిర్ధారణ, సేకరణ) నాలుగో సవరణ నిబంధనలు, 2026'ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది.

## నేడు పసునూరి రఘుమారెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు




**కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తన తండ్రి పసునూరి రఘుమారెడ్డి జ్ఞాపకార్థంగా నేడు చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ పసునూరిగేందర్ రెడ్డి తెలిపారు. వేసవి కాలం కావడంతో బస్టాండ్ సమీపంలో ప్రజలు ఎక్కువగా రద్దీగా ఉంటూ త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నట్లు తెలవడంతో మా నాన్నగారి జ్ఞాపకార్థం గా మా కుటుంబ సభ్యులందరికీ సహకారంతోటి ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని నేడు 10 గంటలకు ఈ కార్యక్రమా ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరినారు.

## శంకర్‌పల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు బద్దం శశిధర్ రెడ్డి నివాళులు

### మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ రక్తదాన శిబిరంలో యువతకు ప్రోత్సాహం





**శంకర్‌పల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కూడా ఆయన పాల్గొని యువతను రక్తదానం చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ నర్సింలు, విజయ్ , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగలి విట్టలయ్య,1వ వార్డు కౌన్సిలర్ ఎర్రోళ్ల ఆనంద్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**శంకర్ పల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ మంగళవారం కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అర్జున్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**ఆలేరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** ఆలేరు పట్టణ కేంద్రంలోని వేణు కాంప్లెక్స్ సమీపంలో గల రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కులమతాలు భేదం లేకుండా అందరూ సమానంగా ఉండాలని, రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిర శరణ్య, సంస్థ అధ్యక్షుడు న్యాయవాది చింతల సాయిబాబా ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ బీజన్న బాలమణి భాస్కర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎంఎస్ విజయకుమార్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యమ్ ఎజాజ్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు మల్లెల శ్రీలత, జట్ట నీరజ పస్తం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులు సన్మానించిన అశ్విన్



**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** దూలపల్లి డివిజన్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువతో సన్మానించి వారికి స్టీల్ బాటిల్ బహుకరించారు. టిఫిన్స్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్ల రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కొంపలు దూలపల్లి బిజెపి అధ్యక్షులు సతిసాగర్, సరితారావు, జనార్దన్ రెడ్డి,శివాజీ రాజు శంకర్ నాయక్,అశోక్, మహేందర్ మధు దుర్గా నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

## కొంపల్లిలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** కొంపల్లి డివిజన్ సెంట్రల్ పార్క్ కాలనీలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, కొంపల్లి మాజీ సర్పంచ్, మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెమ్మి నాగమణి దేవేందర్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు అన్నారం గోపాల్ రెడ్డి, బైరి ప్రశాంత్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మెడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి గోపాల్నా. యకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాపూర్ నగర్ లో బస్సు షెడ్డు ను నిర్మించాలి : మదన్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** శాపూర్ నగర్ ప్రాంత ప్రజల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అక్కడ తక్షణమే అత్యాధునిక బస్సు షెడ్డును ఏర్పాటు చేయాలని కార్మికుల నాయకులు ముద్దపురం మదన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాజీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణతో కలిసి ఐడీఏ జీడిమెట్ల బస్సు డిపోను సందర్శించి, డిపో మేనేజర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎండ, వానలతో ప్రయాణికుల అవస్థలు శాపూర్ నగర్ మీదుగా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, కార్మికులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని మదన్ గౌడ్ పేర్కొన్నారు. అక్కడ బస్సు స్టాప్ ఉన్నప్పటికీ, సరైన షెడ్డు లేకపోవడంతో ప్రయాణికులు మండుతున్న ఎండలో, వర్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేనేజర్‌కు వివరించారు. ప్రజలు నీడ లేక రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సి వస్తోందని, తక్షణమే ప్రయాణికుల సౌకర్యార్థం నీడ కల్పించేలా షెడ్డును నిర్మించాలని కోరారు. బస్సులను నిర్ణీత ప్రాంతంలో ఆపడం ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుందని చర్చించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నాయకులు డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించి, బస్సు షెడ్డు ఏర్పాటుకు అనువైన స్థలం గురించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముద్దపురం మదన్ గౌడ్, బూరుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాన్య ప్రజల, కార్మికుల కష్టాలను గుర్తించి అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరారు. దీనిపై డిపో మేనేజర్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు షెడ్డు సమస్య పరిష్కారానికి తక్షణ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికార సాధన తోనే భారతదేశ పురోగతి చెందుతది : గుడ ఐలయ్య గౌడ



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** జగద్గిరిగుట్ట లోని రోడా మేస్త్రి నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు వరమ్మ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని భారత రాజ్యాంగం నిర్మించి అందించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాధికారం సాధన తోనే సామాజిక న్యాయం సమసమాజ స్థాపన ఏర్పడుతుందని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు, సర్వ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ ఎం రాజు. సామాజిక కార్యకర్త రవిశంకర్, రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు బి ఆనంద్ బాబు, మహిళా నాయకులు సత్యలక్ష్మి, జ్యోతి, సులోచన, జయమ్మ, సిహెచ్ లక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడటమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాలి : కీలుకాని లక్ష్మణ్





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను సిపిఎం పార్టీ షాపూర్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్. అనంతరం కుత్బుల్లాపూర్ మండల సెంట్రింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ బస్ స్టాప్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పిల్లలకి నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే మేధావులను పాలకులు అణిచివేస్తున్నారని, అంబేద్కర్ సమీకరించు బోధించు పోరాడు అనే నినాదాన్ని నేడు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దేశంలో కుల అసమామతలు మతాల మధ్య ఘర్షణ లు నేటికీ కొనసాగు ఉన్నాయని మహిళల హక్కులు కాలరాయపడుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అనేక హక్కులు నేడు హరించబడుతున్నాయని హక్కుల సాధన కోసం నేటి తరం నడుం బిగించాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించబడిన విద్య వైద్యం ఉపాధి అవకాశాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం మండల నాయకులు ఈ.దేవదానం, నర్సింలు, దుర్గా నాయక్, వీరేష్, కే శీను, మధు, చంద్రకాంత్, మారుతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ సేవలు చిరస్మరాణీయం : చంద్రారెడ్డి



**కూకట్‌పల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ దేశానికి చేసిన సేవలు చరస్మరణీయమని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. అంబెద్కర్ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యం వెంకట్ రెడ్డి , తాటి కిరణ్, లక్ష్మణ్, కె.యాదగిరిశరత్ రెడ్డి, రాజిరెడ్డి, జగదీష్, పందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** గాంధీ నగర్ లోని నందా నగర్ చౌరస్తాలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనాథ్, హరి బాబు, కార్తిక్ గౌడ్, దాస్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.

## రంగారెడ్డి నగర్‌లో ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రంగారెడ్డి నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్‌రాజు, జోసెఫ్, జగదీష్ బాబు, శ్రీనివాస్, అర్జున్ రావు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్నా విద్యుత్ సిబంది సమ్మె



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏడవ రోజు సమ్మెలో కూర్చోవడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కి పూలమాల, విద్యుత్ సిబంది యొక్క వినతి పత్రము సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అలీ, శేఖర్, మధు, హరి, రవి కార్మికులు పాల్గొన్నారు.

## చిన్న కందుకూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** యాదగిరిగుట్ట మండలం లోని చిన్న కందుకూరు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామ ప్రజల సహకారంతో విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఎమ్మెల్సీ ఎల కంటి సత్యం, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు, శోభారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచి బొల్లారం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**ఆలేరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని భవాని డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు, మొత్తం 40 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు, అఖిల్ చారి సమర్థంగా నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారందరికీ అభినందించారు.

## మాసాయిపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర అయిలయ్య.



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో అంబేద్కర్ జన్మదిన సందర్భంగా నూతన విగ్రహాన్ని కి పూలమాలు వేసి, ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నరసింహులు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విగ్రహ దాత వంటేరు ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ కళ్లెం జహంగీర్ గౌడ్ తదితరులు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:-** దూలపల్లి డివిజన్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గంగా నాయక్, మాజీ కౌన్సిలర్ దేవేందర్, కిరణ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గరిసె నరేందర్ రాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బైరి శివకుమార్ గౌడ్



**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** దూలపల్లి డివిజన్ పరిధిలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైది శివకుమార్ గౌడ్ పాల్గొని నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం విద్య న్యాయం స్వాభిమానానికి ఆ మహనీయుని జీవితమే మనందరికీ మార్గదర్శకం అని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని కలలు కన్న మహానుభావుడు మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను ఆచరిద్దాం, సమాన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు నరేందర్, చింతల నాగరాజు, గడ్డం ప్రసన్నకుమార్, అశోక్, రహీం విజయ్ తదితరులు పాల్గొన్నారు

## కొంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొంపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** కొంపల్లి డివిజన్ పరిధిలోని భారత రాజ్యంగా డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్ రాజ్యంగా నిర్మాణంలో ఎనలేని కృషిచేసిన డా. భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొంపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుని బాధ్యతలో ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర శాఖ సూచన మేరకు సాముహిక రాజ్యంగా పీఠిక చదివారు . మేడ్చల్ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులు అర్పించి, స్థానిక బీజేపీ నాయకులు అశ్విన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో . అనంతరం కొంపల్లి ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ప్రధానకార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, శివాజీ రాజు,జీవన్ రెడ్డి గార్లతో కలిసి పాల్గొన్నాను. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమ నిర్వాహకులు దేవేందర్ ని శాలువాతో సన్మానించాను. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్ నాయక్, అశోక్, కొంపల్లి పట్టణ నాయకులు చక్రధర్, నరసింహ, మధు, నర్సింగ్ రావు, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రావు, మహేందర్ సాగర్, మురళి కృష్ణ, శ్రీకాంత్, భారతి, ఉమేష్, తిరుపతి, శైవులు, మహేష్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పాలమూరు పులకించె.. నీలి రంగు పులుముకొనె





## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ యెన్నం, కలెక్టర్, ఎస్పీ**

**చౌరస్తా అంతా జై భీమ్ నామస్మరణ..**

**వెల్లువెత్తిన జనవాహిని**

**మహబూబ్‌నగర్ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం మార్మోగింది. నీలి జెండాల రెపరెపలు, జై భీమ్ నినాదాల హోరు మధ్య పాలమూరు గడ్డ బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకుంది. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. జ్ఞాన సూర్యుడికి ఘన నివాళి, వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే దేశంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం దక్కిందని స్పష్టం చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి విగ్రహానికి నివాళు లర్పించి, బాబాసాహెబ్ స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ పాల్గొని నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో హోరెత్తిన పట్టణం వార్డు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో అంబేద్కర్ చౌరస్తా కిక్కిరిసిపోయింది. రంగురంగుల పూలతో ముస్తాబైన బాబాసాహెబ్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పుల దరువులు, ఆటపాటల మధ్య నీలి జెండాలతో యువత చేసిన ప్రదర్శనలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి.



## బిఆర్ఎస్ హయాంలోనే అంబేద్కర్ కు సముచిత గౌరవం: చల్మెడ

**వేములవాడ పట్టణంలో బైక్ ర్యాలి**



**వేములవాడ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములవాడలోని తిప్పాపూర్ వార్డులో ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పట్టణ మున్సిపల్ చెర్మన్ పుల్కాం రాజుతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, వాసాల శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్ సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం, బహుజన సేన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖైరతబాద్ రవాణా కార్యాలయంలో అరైవ్, అలైవ్ కార్యక్రమం

**ప్రమాదల నివారణ లక్ష్యంగా అరవై అలైవ్ కార్యక్రమం చేపట్టిన రవాణా శాఖ**

**హాజరైన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఆర్టీసి, రవాణా శాఖ ఉన్నతాధికారులు**

**రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13 -18 వరకు కార్యక్రమాలు**

**రోడ్డు భద్రత కు సంబంధించి ప్రతిజ్ఞ చేసిన మంత్రి పొన్నం, రవాణా శాఖ ఉన్నతాధికారులు**



**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు ప్రజలది కూడా అని, ప్రజలు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అని, 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం అని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికీ సహాయం చేస్తే 25 వేలు అందచేస్తున్నాం అని, గోల్డెన్ అవర్ లో సహాయ పడితే ప్రాణాలు కాపాడగలం అని, రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన కార్యక్రమాలతో మరణాలను తగ్గిస్తున్నాం అని, రోడ్డు భద్రత పై ప్రజలు, వాహనదారులు సామాజిక బాధ్యత తో ఉంటారని ఆశిస్తున్నాం అని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళి





## న్యాయ్ బోజ్ - సహపంక్తి భోజనంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, యెన్నం

**అంబేద్కర్ ఆశయ బాటలో నడవాలని పిలుపు**

**మహబూబ్‌నగర్ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన'న్యాయ్ బోజ్'(సహపంక్తి భోజన)' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని బాబాసాహెబ్ పట్ల తమకున్న అచంచల గౌరవాన్ని చాటుకున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి, అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవడమే ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని పేర్కొన్నారు. సహపంక్తి భోజనంతో ఐకమత్యం:

అనంతరం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యేలిద్దరూ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూర్చుని భోజనం చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ మున్సిపల్ మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సమానత్వ స్ఫూర్తి చిరస్మరణీయం : ఇన్చార్జి డిఆర్ఓ శ్రీధర్.

**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వ స్ఫూర్తి చిరస్మరణీయమని ఆయన అందించిన సేవలను ఇన్చార్జి డిఆర్ఓ శ్రీధర్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయలక్ష్మి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :-** దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ఉప్పల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈరోజు యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారన్నారు. కుల మత నిర్మూలన గావించి సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓరాజేష్ కుమార్, ఏసిపి వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఎంఆర్ఓ పూల్ సింగ్, డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్డిఎం శివ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, కుల సంఘాల నేతలు పాల్గొన్నారు



# యుద్ధోన్మాద మత్తు దిగితేనే...ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

## కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా , ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

# ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

## దక్షిణాది ప్రభావం తగ్గడం ఖాయం

## సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్

మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్టంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 స్థానాలకు పెంచే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ముందునుంచి తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలు నిరసిస్తున్నాయి. దక్షిణాదిపై కుట్రగా అభివర్ణిస్తున్నాయి.

# నవ భారత నిర్మాణానికి నారీశక్తి ఊతం!

మహిళా సాధికారత సనాతన భారతంలో కొత్త భావన కాదు. మన సంస్కృతిలో ఇది వేల ఏళ్లుగా ఉన్న ఆచరణ. వేదకాలంలో మహిళలు జ్ఞానంలో, ధర్మంలో, సమాజ నిర్మాణంలో, అభివృద్ధిలో, వేదాంత చర్చలలో ప్రధాన పాత్ర పోషించారు. ఉభయ భారతి, గార్గి, మైత్రేయి వంటి మహానుభావురాళ్లు సమాజానికి మార్గదర్శకులయ్యారు. "యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః" అనే భావం మహిళలకు భారత సంస్కృతిలో ఉన్న గౌరవాన్ని స్పష్టం చేస్తోంది. కాలక్రమేణా విదేశీ దాడులు, సామాజిక మార్పులు, వలస పాలన వంటి కారణాల వల్ల మహిళల స్థానం క్రమంగా తగ్గింది. స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగం సమానత్వాన్ని ఇచ్చినా, రాజకీయ ప్రాతినిధ్యం మాత్రం తక్కువగానే ఉంది. మహిళా రిజర్వేషన్ గురించి ఎన్నో దశాబ్దాలుగా చర్చలు జరిగాయి కానీ అమలు కాలేదు. ఈ లోటు ప్రజాస్వామ్యంలో అసమతుల్యతను కలిగించింది. 2023 సెప్టెంబర్ 19న మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 20న లోక్‌సభ ఆమోదించింది, సెప్టెంబర్ 21న రాజ్యసభలో ఆమోదం పొందింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చరిత్రాత్మక నిర్ణయం భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపు. భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ బిల్లు కేవలం ఆమోదం పొందడమే కాదు, ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మరింత స్పష్టతతో అమలు దిశగా ముందుకు సాగింది. తన ప్రసంగంలో మోదీజీ మహిళా శక్తిని దేశ అభివృద్ధికి కీలక శక్తిగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14శాతం మాత్రమే ఉండేది. రాష్ట్ర అసెంబ్లీలలో ఇది సాధారణంగా 8శాతం నుంచి 10శాతం మధ్యలోనే ఉంది. ప్రపంచ సగటు మహిళల ప్రాతినిధ్యం పార్లమెంట్లలో సుమారు 26శాతం వరకు ఉంది. ఈ సంఖ్యలు మన దేశంలో ఉన్న లోటును స్పష్టంగా చూపిస్తున్నాయి. కానీ ఇప్పుడు అమలు కాబోతున్న 33శాతం ప్రపంచంలోనే భారత మహిళను శక్తిమంతం చేస్తుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ద్వారా ఈ బిల్లును వేగంగా ముందుకు తీసుకెళ్లడం, 2029 నాటికే అమలు దిశగా స్పష్టమైన సంకల్పాన్ని చూపిస్తోంది. ఇది కేవలం చట్టపరమైన ప్రక్రియ కాదు, ఇది ఒక దిశానిర్దేశం. మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం సంఖ్యల విషయం కాదు. ఇది పాలనలో నాణ్యతను పెంచే అంశం. మహిళలు సమాజ సమస్యలపై లోతైన అవగాహనతో, సున్నితమైన దృక్పథంతో నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం, విద్య, సంక్షేమం వంటి ముఖ్య రంగాల్లో మరింత సమగ్రమైన విధానాలు అమలవుతాయి. ఈ బిల్లుతో సామాజికంగా మహిళల భద్రత, గౌరవం, హక్కులపై మరింత దృష్టి పెరుగుతుంది.

ఆర్థికంగా మహిళల భాగస్వామ్యం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. పాలనలో సమానత్వం పెరిగి ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. సాంస్కృతికంగా కూడా ఇది మన పురాతన విలువలకు అనుగుణంగా "శక్తి" భావనను మళ్లీ స్థాపిస్తుంది. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు మన సంస్కృతి, ఆధునికతల మధ్య ఒక బలమైన సేతువుగా నిలుస్తోంది. ఇది కేవలం స్థానాల కేటాయింపు కాదు. ఇది సమానత్వానికి,ˇక్తిమంతమైన భారత నిర్మాణానికి ఒక దిశా నిర్దేశం.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

## చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం

## దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# ఫార్మాకు దీటుగా ఇంజనీరింగ్ ఎగుమతులు

ఇప్పటివరకు ఫార్మా రంగ ఎగుమతులకు ప్రసిద్ధి చెందిన తెలంగాణ.. ప్రస్తుతం ఇంజనీరింగ్ ఎగుమతుల్లో సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. విమాన విడి భాగాలు, రక్షణ రంగ పరికరాలు, పారిశ్రామిక యంత్రాల ఎగుమతుల్లో రాష్ట్రం గణనీయ వృద్ధిరేటు సాధించింది. 2023-24 నుంచి 2024-25 మధ్య దేశీయ ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9 శాతం వృద్ధితో మొదటి స్థానాన్ని సాధించిందని 'వాణిజ్య రంగంలో జాతీయ దిగుమతులు, ఎగుమతుల వార్షిక రికార్డులపై విశ్లేషణ (నిర్యత్)' అనే నివేదిక తెలిపింది. 2022-23లో 1827 మిలియన్ల డాలర్లుగా ఉన్న ఇంజనీరింగ్ ఎగుమతులు.. 2024-25 నాటికి 103 శాతం వార్షిక సమ్మిళిత వృద్ధిరేటు (సీఏజీఆర్)తో 7535 మిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే రెండేళ్లలో రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్ ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయని గణాంకాలు చెబుతున్నారు. దక్షిణాది రాష్టాల సగటు వృద్ధిరేటు 10 శాతం మాత్రమే. రాష్ట్ర ఎగుమతుల్లో ఇంజనీరింగ్ వస్తువుల వాటా 38.44 శాతంగా నమోదైంది. 2025-26తోపాటు వచ్చే పదేళ్లలో ఇదేరకమైన వృద్ధిరేటు సాధించే అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వర్గాల కథనం. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో భారీ ఉత్పత్తులు పెరగడం వల్లే ఇంజనీరింగ్ ఎగుమతులు పెరిగాయని యూనియన్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టరేట్ జనరల్ గణాంకాలు తెలిపాయి. 2023-24లో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టే నాటికి ఇంజనీరింగ్ ఉత్పత్తుల్లో 8వ స్థానంలో ఉన్న తెలంగాణ.. ప్రస్తుతం నాల్గవ అతిపెద్ద ఇంజనీరింగ్ ఎగుమతుల రాష్ట్రంగా నిలిచింది. మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఇంజనీరింగ్ ఉత్పత్తుల్లో గట్టి పోటీనిస్తున్న తెలంగాణ.. భవిష్యత్తులో మరింతగా ఇంజనీరింగ్ ఉత్పత్తులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి అడుగులు పడటంతోపాటు ఇతర రాష్ట్రాల కంటే భారీగా భూములు



ఉండటంతో తెలంగాణ దూకుడు ప్రదర్శిస్తుందని పరిశ్రమ వర్గాల కథనం. హైదరాబాద్‌లో లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్, ఎయిర్‌బస్, సఫ్రాన్, జీఈ ఏవియేషన్, ప్రాట్ అండ్ విట్నీ, కాలిన్స్ ఏరోస్పేస్, హనీవెల్ వంటి అంతర్జాతీయ కంపెనీలు తమ కేంద్రాలను ఏర్పాటుచేయడం, విడి విభాగాల ఉత్పత్తులతో తెలంగాణ కీలక తయారీ రంగంగా అవతరించింది.

# ఎండ తీవ్రత.. ప్రజలకు మంత్రి సీతక్క కీలక సూచనలు సీతక్క

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, కాబట్టి ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచించారు. సాధ్యమైనంత వరకు పనులను ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పూర్తి చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంటివద్ద ఉండటం మంచిదని అన్నారు.



తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తలకు టోపీ లేదా తలపాగా పెట్టుకోవాలని, శరీరాన్ని ఎండ నుంచి రక్షించుకోవాలని సూచించారు. జాగ్రత్తలు పాటించాలని లేదంటే వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ చలివేంద్రాలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించామని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు మంత్రి సీతక్క సూచనలు చేశారు. వేసవి కాలంలో పనులు జరుగుతున్నందున కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తలపాగా ధరించడం, సమీపంలోనే తాగునీరు ఉంచుకోవడం చేయాలని అన్నారు. పని స్థలాల్లో మంచినీటి సదుపాయం తప్పనిసరి అని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మీ ఆరోగ్యం మీకే కాదు, ప్రభుత్వానికి కూడా ముఖ్యమే అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని అన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

బీఆర్‌ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com